కేవిషయము నంబరు :- 215

రి.క.నం.232/ఇఇ-1/వుడా-డిబి/డి2,

విషయము :-వుడా - పనులు - ఇఇ-1 - సిరిపురము జంక్షను గాంధీషేసువద్ద గురజాడ కళా క్షేత్రము నిర్మించుట -స్టేజి మరియు గాలరీ కట్టుట.

- - - - - - - - -

విశాఖ నగరాభివృద్ధి సంస్థ, సిరిపురము గాంధీషేసు వద్ద ప్రతిష్టాకరమైన గురజాడ కళాక్షేత్రము స్టేజి మరియు గాలరీల నిర్మాణము చేపట్టినది. శ్రీ గురజాడ అప్పారావు విగ్రహాన్ని గౌ|| ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావుగారు తే 9-6-86 దీన ఆవిష్కరించిరి.

మొదటిదశగా 2500 ప్రేక్షకులు కూర్చుండు సామర్థ్యముగల ఓపెన్ ఎయిర్ థియేటరు నిర్మించుటకు నిర్ణయించడమైనది మరియు స్టేజి నిర్మాణము చేపట్టడమైనది. ఇంతవరకు రూ.29.14లక్షలకు ఉపాధ్యక్షులు, నగరాభివృద్ధి సంస్థ వారుస్టేజి మరియు గాలరీ కట్టుటకు మంజూరు చేసిరి. కలక్టరు, విశాఖపట్నం వారు ఇంతవరకు రూ.15.70 లక్షలు పై ప్రాజెక్టు చేపట్టుటకు నిధుల విడుదల చేసిరి.

పై ప్రాజెక్టుకు స్టేజి, గేలరీ, స్టేజి డెకరేషను, విద్యుత్ సరఫరా మరియు మంచినీరు శానిటరీ లైనులు వేయుటకు సుమారు రూ.40.00 లక్షలు ఖర్చు చేయ వలసి యున్నది. నగరాభివృద్ధి సంస్థ అధ్యక్షులు మరియు కలక్టరు విశాఖపట్నం వారు, సదరు ప్రాజెక్టుకు ఖర్చు అయ్యేనిధులను ఈ క్రిందివిధముగా విభజించిరి.

| | | |
|---|---|---|
| 1. | కలక్టరు, విశాఖపట్నం నిధుల నుండి | రూ. 16.00లక్షలు. |
| 2. | ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నుండి | రూ.ప్రాజక్టుకయ్యే ఖర్చులో 25 శాతము రూ.10.00 లక్షలు. |
| 3. | నగరపాలక సంస్థ, విశాఖ పట్నం | - డిటో - |
| 4. | నగరాభివృద్ధి నిధుల నుండి | మిగిలిన మొత్తము రూ.4.00 లక్షలు. |

సదరు ప్రాజెక్టుకు అయ్యే ఖర్చు సుమారు రూ.40.00 లక్షలుకు పరిపాలనా సంబంధమైన మంజూరు పొందుటకు ఆంధ్రప్రదేశ్ గృహవసతులు మున్సిపల్ శాఖ మరియు నగరాభివృద్ధి విభాగమునకు ఎడ్రెస్ చేయుటకు మరియు కావలసిన నిధులను పై నుదహరించిన విధముగా సమకూర్చుకొనుటకు పై విషయమును, నగరాభివృద్ధిసంస్థ,విశాఖ పట్టణము ముందుంచడమైనది.

215 ఆమోదించడమైనది. స్పెషల్ ఆర్కిటెక్ట్ టు గవర్నమెంటు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, హైదరాబాద్ వారి సలహా మేరకు ప్లానులు మార్చుటకు తీర్మానించడమైనది.